


# కరపత్రం

SINCE 2014

మంగళవారం మార్చి 04 2025 | సంపుటి :0 | సంచిక : 141 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## జక్రాన్ పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

కేంద్ర మంత్రులను కోరిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి




2లో

## రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఒప్పుకునేది లేదు: కోదండరాం



2లో

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో పిల్



2లో

## బనకచర్లపై కేంద్రానికి మా అభ్యంతరం చెప్పాం: సీఎం రేవంత్ రెడ్డి



2

# కృష్ణా జలాల్నిఏపీ

## అక్రమంగా వాడుకుంటోంది: సీఎం రేవంత్

- కృష్ణా జలాలపై తెలంగాణకు అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ: రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కృష్ణా డెల్టా స్థిరీకరణతో ఎక్కువ నీటివాడకం
- గోదావరిలోనూ ఇదే సమస్య తలెత్తనుందన్న సీఎం




కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ తో భేటీ సీఎం రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్. నీటి కేటాయింపులు..ప్రాజెక్టులకు నిధులపై ప్రధానంగా చర్చించామని చెప్పారు.

కృష్ణాజలాల్ని ఏపీ అక్రమంగా వాడుకుంటోందన్నారు. దీనిపై జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ను కోరినట్లు చెప్పారు. ఏపీ కృష్ణా నీటిని అక్రమంగా తరలించుకపోతుందన్నారు. కృష్ణా డెల్టా స్థిరీకరణ చేసుకుని ఎక్కువ నీటిని వాడుకుంటోందన్నారు. గోదావరి ప్రాజెక్టుపై ఏపీ నిర్మిస్తోన్న బనకచర్లపై అభ్యంతరం చెప్పామన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో గోదావరిలో కూడా ఇదే తరహా సమస్య వస్తుందన్నారు రేవంత్ రెడ్డి. నికర జలాల కేటాయింపు తర్వాతే ఏదైనా ప్రాజెక్టకు అనుమతివ్వాలన్నారు రేవంత్.

కృష్ణా నది జలాలను ఏపీ అక్రమంగా తీసుకెళ్తన్నవిషయాన్ని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కు ఫిర్యాదు చేశామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పాలమూరు రంగారెడ్డి,సీతారామ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరామన్నారు. ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరాం.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారని చెప్పారు.

మిగతా 2లో

## గిర్ అడవుల్లో ప్రధాని మోదీ సఫారీ

**ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు.**

ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.






2

## సబితా ఇంద్రారెడ్డి సెటైర్లు

## ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



బడంపేట, మార్చి 3: ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల ... చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అసమర్థమని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్నారని ఆరోపించారు.
- డబ్బులు అందుతాయనే ఆశతో కుటుంబాలు అప్పులు చేస్తుండగా, సకాలంలో చెక్కులు ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు కష్టాల్లో ఉన్నారని పేర్కొన్నారు.
- అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా పాలనలో మార్పు లేదని, ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.
- కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు



ధర్మారం, మార్చి3 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనతో ధర్మపురి నియోజకవర్గంలో వరి పంటలు ఎండుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్




తెలంగాణలో ఏసీబీ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో లంచాలు తీసుకుంటున్న ఉద్యోగులను ఎక్కడిక్కడి ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటుంది. ఇటీవల పోలీస్ డిపార్ట్ మెంట్, మండల రెవెన్యూ ఆఫీసులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏసీబీ విస్తృత తనిఖీలు చేస్తుంది.

మార్చి 3న నిజామాబాద్ కవితా కాంప్లెక్స్ లో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ దాడులు చేసింది. బాధితుడి నుంచి రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ శ్రీరామరాజును ఏసీబీ పట్టుకుంది. ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ముందస్తు ప్లాన్ ప్రకారం ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా సబ్ రిజిస్ట్రార్ ను పట్టుకుంది . అదుపులోకి తీసుకుని విచారిస్తోంది ఏసీబీ. రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## రాస్తున్న క్రమంలోనే నవల రూపం దాల్చుతుంది

ఓల్గా ఒక ఫెమినిస్ట్ ఆల్కెమీ. ఆమె పేరే సంకెళ్లు తెగుతున్న సంగీతమై మధుర మంజులంగా మనని ఆవహిస్తుంది. ఓల్గా నామవాచకం కాదు, సర్వనామం. ఆమె కోరుకున్న స్వేచ్ఛ ఆమెకు మాత్రమే పరిమితమైంది కాదు, స్త్రీలందరికీ సంబంధించింది. వేల సంవత్సరాలుగా అంగీకృతమైపోయిన స్త్రీల అణచివేతనీ, దోపిడీనీ, బానిసత్వపు పద్ధతులనీ ప్రతిఘటించి ఎదుర్కొనే చైతన్యాన్ని ఇస్తూ, స్త్రీలకు తమ చరిత్రను తాము అర్థం చేసుకునే సదవకాశాన్ని కలిగించిందామె సాహిత్యం. స్త్రీలను బుద్ధిజీవులుగా నిలబెట్టడమే ఆమె సాహిత్యోద్యమం సాధించిన విజయం. ఓల్గా రాసిన తొమ్మిది నవలలూ మనందరి హృదయాల మీద ముద్రించుకుపోయినవే. ఇది 'నవలా శిల్పం' శీర్షికన ఆమెతో చేసి సంభాషణ.మీరు నాన్‌ఫిక్షన్, ఫిక్షన్ రెండూ విస్తృతంగా రాశారు. వ్యాస ప్రక్రియలో ఒక భావజాలాన్ని, ఒక సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయడం సులువే. కానీ నవలా ప్రక్రియలో మీరు నమ్మిన సిద్ధాంతాన్ని అర్థం చేయించడం, ఆ భావాలని ఒప్పుదలగా పంచడం కష్టం కాలేదా? నేను ఒక సిద్ధాంతాన్ని, భావజాలాన్ని నవలల్లో రాశానని, లేదా వాటిని చెప్పటం కోసం నవలలు రాశాననీ అందరూ అనుకుంటారు, అంటారు. చివరకు నేనూ నిజమే అనుకునేంతగా ఆ మాట స్థిరపడింది. దీని గురించి విపులంగా ఆలోచిస్తే%–% సిద్ధాంతం గానీ, భావజాలం గానీ ఎలా పుడతాయి? సిద్ధాంతకర్తలు ఒక సిద్ధాంత నిర్మాణాన్ని ఎలా చేస్తారు. సమాజంలో మానవుల బాధలను, వేదనలను, దుఃఖాన్ని, వాటికి కారణమైన దోపిడిని, అణచివేతను అర్థం చేసుకునే ప్రయత్నం చేసేటపుడు, వారు కనుగొన్న కారణాలను ఒక పద్ధతిలో చెప్పినప్పుడు అది సిద్ధాంతమవుతుంది గదా! అంటే సామాజిక మానవ జీవితం గురించిన లోతైన అవగాహనే సిద్ధాంతం. ఆ జీవితం గురించి ఒక చిన్న పరిధిలో, కొందరు వ్యక్తులను మాత్రమే తీసుకుని, వాస్తవికతతో పాటు కాల్పనికతనూ కొంత జోడించి, సూటిగా, రసవంతంగా రాస్తే అది సాహిత్యమవుతుంది. వాస్తవికత, కాల్పనికతల మేళవింపు ఎంత చిక్కగా, అందంగా రాయగలిగాడనేదే రచయిత వ్యక్తిగత శైలి, శిల్పం అవుతుంది. సిద్ధాంతంపై గట్టి పట్టు ఉండటం వల్ల మానవ జీవితాన్ని అర్థం చేసుకునే వీలు కలిగి రాయాలనుకున్న విషయంపై స్పష్టత వచ్చి, రచయిత శైలి మెరుగుపడుతుంది. అందువల్ల ఎలాంటి వ్యాసాలు రాసినా నవలలు రాయటానికి ఏ ఇబ్బందీ రాదు. వ్యాసాలు రాయటం వల్ల నవలల్లో ఒక సరళత, సూటిదనం వస్తుంది. రెండింటికీ మంచే జరుగుతుంది. కొ.కు., చలం వీళ్ళంతా ఈ మార్గం వేశారు.ఒక నవలకు మీ మనసులో మొదటి విత్తు పడటం, రాయటానికి ఉపక్రమించటం... ఈ రెండు దశల మధ్య మీ ఆలోచనా ప్రయాణం ఎలా ఉంటుంది?నవల కోసం ఇతివృత్తం అనుకున్న తర్వాత చాలా రోజులు రాయకుండా ఉంటాను. దాని గురించి ఆలోచన కూడా సబ్ కాన్షస్ మైండ్‌లో జరుగుతుంది. పనిగట్టుకుని ఆలోచించను. నోట్స్ రాసుకోను. కొన్నాళ్ళ తర్వాత ఆ నవల రాసుకుంటూ వెళ్తాను. రాస్తున్న క్రమంలోనే నవల రూపం దాల్చుతుంది. మొదటి నవలలు, అంటే 'గులాబీలు' (1992) వరకూ, ఫెయిర్ చేసేటపుడు చిన్న చిన్న మార్పులు జరిగేవి. ఆ తర్వాత ఒకేసారి ఫెయిర్ రాయటం మొదలైంది. రాసి కుటుంబరావుకి చదవమని ఇవ్వటం, అతను బాగుందనటం, అంతే%–% ఆ తర్వాత ఇక దానిని మళ్ళీ చదివే పని పెట్టుకోను. అచ్చయిన తర్వాత కూడా చదవను. ఇక ఆ రచన నాది కాదు. పాఠకులది. దానితో నా రిలేషన్ పూర్తవుతుంది. దానిని గౌరవించుకుంటాను. అదే సమయంలో దానితో కొంత దూరాన్ని పాటిస్తాను. మళ్ళీ మళ్ళీ దానితో జోక్యం చేసుకోను.

మీ మొదటి నవల రాసే క్రమంలో రచనా పరంగా ఎదుర్కొన్న సవాళ్ళూ, ఇబ్బందులు? మొదటి నవల 'సహజ'. నలుగురు స్నేహితురాళ్ళ కథ. పెళ్ళికి ముందు వారి జీవితాలలో, పెళ్ళయ్యాక వారి జీవితాలలో ఎలాంటి మార్పు వచ్చింది, ఆ మార్పు వల్ల ఊపిరాడని ఇద్దరు స్త్రీలు తమ జీవితాలను మార్చుకోవటానికి ఎలా సాహసించారు. ఆ సాహసానికి వారిని ప్రేరేపించిన స్నేహితురాలి జీవితం ఎందుకు, ఎలా భిన్నంగా ఉంది? %–% ఈ విషయాన్ని చాలా తక్కువ పేజీలలో రాయాలి. 'చతుర' మాస పత్రికలో ఒక నవలంతా వచ్చేది. దానికి పేజీల పరిమితి ఉండేది. అందువల్ల ఇన్ని విషయాలను సూటిగా, స్పష్టంగా, అర్థవంతంగా, చదివించే గుణం ఉండేలా రాయటం ఒక సవాలే. ఈ పరిమితులున్నాయి, ఈ లక్ష్యం ఉంది అనేది బాగా అర్థం చేసుకున్న తర్వాత అది కష్టం కాలేదు. సులువగానే రాసేశాను. పైగా నా గురువులని చెప్పుకోగలిగిన చలం, కొ.కు.లు రాసినవి కూడా చిన్న నవలలే. చెప్పినవి లోతైన విషయాలు. విపరీతమైన రీడబిలిటి. వారి బాటలో ప్రయాణం చేశాను.మీరు నాలుగు దశాబ్దాల క్రితమే రాసిన 'మానవి' నవలలో అస్తిత్వవాదాల వెలుతురు లోంచి స్త్రీల జీవితాలని%–% ముఖ్యంగా వైవాహిక, కుటుంబ వ్యవస్థలను%–% లోతులకు వెళ్ళి విశ్లేషించారు. పితృస్వామ్య నియంత్రణల కుట్రని ఏ క్రమంలో అర్థం చేసుకుని, ఏ పరికరాలను ఉపయోగించి 'మానవి' నవల రచనకు మొగ్గారు? పితృస్వామ్యం కేవలం కుట్ర కాదు. అది ఒక సామాజిక వ్యవస్థ. అది ఎప్పటికప్పుడు రూపం మార్చుకుని స్త్రీలను నియం త్రిస్తుంది. ఒకప్పటి భూస్వామ్య పితృస్వామ్యం, ఇప్పటి పితృస్వామ్యం రెండింటి రూపాలు వేరు. సారాంశం మాత్రం అణచివేతే. పితృస్వామ్యం దానికి అవసరమైన ఆధిపత్య, హింసా రూపాలను ఎప్పటికప్పుడు తయారు చేసుకుంటుంది. దీనితో పోరాటం వర్గపోరాటం కంటే కష్టం. శత్రువులు మనవాళ్ళే, ఆయుధాలు చేతిలోంచి సులువుగా జారిపోతాయి. ఐతే స్త్రీలు తమ జీవితాలు తమ చేతుల్లోకి తీసుకోవాలి. తప్పయినా, ఒప్పయినా తమ నిర్ణయాలకు తామే బాధ్యత వహించాలి. ఈ పనులు చేయాలంటే సమాజం విధించిన పాత్రల నుండి (భార్య, తల్లి, కూతురు మొదలైనవి) బైటపడి ముందు మనిషిగా, మానవిగా మారాలి. దాని కోసం స్త్రీలు తమ జీవిత పోరాటాలను చేయాలి అనేది అర్థం చేయించటం కోసం 'మానవి' నవల రాశాను.మీ నవలల్లో 'స్వేచ్ఛ' తెలుగు నేలపై స్త్రీవాదానికి సంబంధించి అత్యంత మౌలికమైన రచన. ఆ నవల తీవ్ర వివాదాలకు, దాడులకు కారణమైంది. అప్పటి స్థితి నేపథ్యంలో ఆ నవల గురించి కొత్త తరం పాఠకుల కోసం చెప్పగలరా? 'స్వేచ్ఛ' నవల 1987 ఫిబ్రవరిలో విడుదలయింది. మార్చి నుంచీ నా వ్యక్తిగత జీవితం మీద దాడి, నా వ్యక్తిగత జీవితానికి, నా రచనకు ముడిపెట్టి ఇంకోవైపు దాడి మొదలైంది. ఆ నవలలో నేను ప్రతిపాదించిన లేక చర్చకు పెట్టిన గృహిణీత్వానికి, పౌరసత్వానికి మధ్య ఉన్న వైరుధ్యం, దాని పరిష్కారానికి జరిగే ఘర్షణ, ఆ ఘర్షణకు కావలసిన స్వేచ్ఛాకాంక్ష, స్వేచ్ఛ%–% వీటిని ఒక మామూలు మధ్యతరగతి యువతి జీవితంలో చూపే ప్రయత్నం చేశాను.

## బనకచర్లపై కేంద్రానికి మా అభ్యంతరం చెప్పాం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం ఉత్తమ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

దిల్లీ: కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు.

"తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది"అని సీఎం తెలిపారు.

"బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం" అని ఉత్తమ్ మీడియాకు వివరించారు.

## గిర్ అడవుల్లో ప్రధాని మోదీ సఫారీ

మొదటిపేజీ తరువాయి

రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు.

### సోమనాథుడికి మోదీ ప్రత్యేక పూజలు

గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం.

### ప్రాజెక్ట్ లయన్ కోసం రూ.2,900 కోట్లు

ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

## మాయావతి కీలక నిర్ణయం.. పార్టీ నుంచి మేనల్లుడి బహిష్కరణ

తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బీఎస్పీ అధినేత్రి మాయావతి పేర్కొన్నారు.

లఖ్‌నవూ: తాను బతికున్నంత కాలం పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండబోరని బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం మాయావతి సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కీలక నిర్ణయం తీసుకున్న ఆమె.. తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'ఎక్స్' వేదిగా వెల్లడించారు. పార్టీకి సంబంధించి అన్ని కీలక పదవుల నుంచి అతడిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన ఒక రోజులోపే బీఎస్పీ అధినేత్రి ఈ చర్యలు తీసుకోవడం గమనార్హం.
అంతకుముందు రోజు ఇదే విషయంపై మాయావతి మాట్లాడుతూ.. తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే కుటుంబమని స్పష్టం చేశారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే వెంటనే తొలగిస్తానన్నారు. బీఎస్పీని రెండు వర్గాలుగా



చీల్చి, బలహీనపరిచే ప్రయత్నం చేసిన ఆకాశ్ మామ అశోక్ సిద్దార్థ్‌ను ఈ నియమానికి అనుగుణంగానే గత నెల పార్టీ నుంచి బహిష్కరించామన్నారు.. ఇప్పుడు మేనల్లుడు ఆకాశ్‌పైనా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తన సోదరుడు ఆనంద్‌కుమార్ మాత్రం పార్టీ నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చేయలేదన్న ఆమె.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఆనంద్‌కుమార్‌తోపాటు రాజ్యసభ సభ్యుడు రామ్‌జీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తలుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.

## 'అర్జెంట్‌గా పిల్లల్ని కనండి': తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ విజ్ఞప్తి

తమిళనాడులో పార్లమెంట్ స్థానాలు తగ్గొద్దంటే కొత్తగా పెళ్లయినవారు

చెన్నై: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రం లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజన తో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు.
నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి" అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. "పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## జక్రాన్ పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

మొదటిపేజీ తరువాయి

ఆర్మూర్, వెలుగు: నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లిలో నూతన విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును కలిసి కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రులిద్దరిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.
నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లిలో నూతన విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని వారిని కోరారు. విమానాశ్రయం ఏర్పాటుకు గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించాలన్నారు. ఈ ఎయిర్ పోర్టు ఏర్పాటు ద్వారా తెలంగాణ యూనివర్సిటీ, బాసర ట్రిపుల్ ఐటీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో చుట్టు పక్కల ప్రాంతాల అభివృద్ధితో పాటు ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక, ఉద్యోగ, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

## రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఒప్పుకునేది లేదు: కోదండరాం

మొదటిపేజీ తరువాయి

రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఒప్పుకునేది లేదన్నారు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం.హైదరాబాద్ ను రెండో రాజధానిగా చేస్తే ఢిల్లి పరిస్థితి రావొచ్చు.. అందుకే రెండో రాజధానికి వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు కోదండరాం. సుప్రీం కోర్టు బెంచ్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి..పార్లమెంట్ ఒక సెషన్ సమావేశాలు ఇక్కడి పెట్టాలని అన్నారు.
హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో మాట్లాడిన కోదండరాం.. విదేశీ కంపెనీలు వస్తే ఒక్క గుజరాత్, మహారాష్ట్రలకే కాకుండా అన్ని రాష్ట్రాలకు రావాలి. కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాలి. ఉత్తర భారత్ తో పోలిస్తే .. దక్షిణ భారత్ లో జనాభా తక్కువ. జనాభా ఆధారంగా నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ చేయనున్నారు. దీని వల్ల పార్లమెంట్ లో ఉత్తర భారత్ నుంచి ప్రాతినిధ్యం పెరిగి... దక్షిణ భారత్ ప్రభావం తగ్గుతుంది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిటి ప్రతిపాదనల్లో లోపాలు ఉన్నాయని అంబేద్కర్ చెప్పారు. ఒక భాష మాట్లాడే వాళ్ళు ఒక రాష్ట్రంలో ఉండాలి.. కానీ ఒక భాష మాట్లాడే వాళ్ళందరినీ తెచ్చి ఒక రాష్ట్రంగా చేస్తామంటే సరికాదు. దక్షిణ భారత్ నుంచి డిల్లీకి వెళ్ళాలంటే చాలా కష్టం. దక్షిణ భారత్ ను పట్టించుకోవడం లేదని అంబేద్కర్ చెప్పారు. ఇప్పుడు ఇదే పరిస్థితి దేశంలో కనిపిస్తోంది.
జలాశయాలను కేంద్రం కంట్రోల్ చేస్తోంది. ఆర్థిక వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారు. దక్షిణ భారత్ లోని రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. కేంద్రం తనకు కావాల్సిన వాళ్లకు అన్ని వడ్డిస్తూ మనల్ని మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను దక్షిణాదిలో ఏర్పాటు చేయాలని అంబేద్కర్ చెప్పారు. బలవంతంగా హిందీ రుద్దడంపై హిందియేతర రాష్ట్రాలు అభ్యంతరం తెలుపుతున్నాయి. కేంద్రం అధికారం ఉందని బలవంతంగా హిందీనీ రుద్దే అవసరం లేదు. అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు, న్యాయమైన వాటాలు దక్కాలి అని కోదండరాం అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో పిల్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన పై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.
తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నాయని.. 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ తెలిపారు. సహాయక చర్యలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని చెప్పారు. ఏజీ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు.. పిల్‌పై విచారణను ముగించింది.

## ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు.?
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్తల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఎండుతున్న పంటలు

మొదటిపేజీ తరువాయి

కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు.
ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# ప్రజానేత జన్మ దిన వేడుకలు

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి సోమవారం. మార్చ్ 03

**ఘనంగా డాక్టర్ పేట భాస్కర్ జన్మదిన వేడుకలు**

తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జన్మదిన వేడుకలను పలు సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కోరుట్లలో సోమవారం పేట భాస్కర్ నివాసంలో తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని శాలువా లతో ఘనంగా సన్మానించి బర్త్ డే కేక్ కట్ చేయించిన పలువురు నాయకులు మాట్లాడుతూ



భవిష్యత్తులో పేట భాస్కర్ మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని ఇప్పటికే జాతీయ స్థాయిలో దళిత బహుజన హక్కుల సాధన నాయకుడిగా ఎదిగిన భాస్కర్ కు గుర్తింపుగా జాతీయ సేవ రత్న, రాష్ట్ర ప్రభుత్వంచే దళిత రత్న, ఆసియా ఇంటర్నేషనల్ రిసోర్స్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డులు పొందిన ఘనతతో పాటు ప్రజానేస్తం ఎన్జీవో సంస్థ, ప్రజాసంఘాల ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని అశిస్తున్నట్లు జేఏసీ జగిత్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మాదిగ సాంస్కృతిక కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మారంపెల్లి శ్రీధర్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. రాజయ్య, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, మేడిపల్లి అధ్యక్షులు చిట్యాల రాజేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు: ఏఆర్ ఏసీపీ

**కరపత్రం ఖమ్మం ప్రతినిధి:-**



పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుపండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష గారు ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పన వత్తిడిలో వుండే పోలీస్ సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో అప్పలనాయుడు పాల్గొన్నారు.

# "ప్రతిభ"కు సన్మానం

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**"ప్రతిభ"ను సన్మానించిన మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది**

సత్య సాయి సేవా సమితి ఆద్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కాం. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మంగిలపల్లి ప్రతిభను సోమవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృత్వంలో కళాశాల



వైస్ ప్రిన్సిపాల్ టీ.దేవన్న సమక్షంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ప్రతిభ చేసిన కృషి వల్ల కళాశాల పేరు, ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. అందుకు ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ప్రతిభ వివిధ రంగాలలో మంచి స్థానాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య శ్రీకాంత్, సత్తయ్య, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా కలిసి వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక తీర్మానం పై ప్రశంసించిన అడ్వకేట్ సాదిక్ షేక్

**కరపత్రం ఖమ్మం ప్రతినిధి:-**



తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లా ను మర్యాదపూర్వకంగా సమ్మాన్ ఎన్జీవో (సొసైటి ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్) వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ కలిసి వక్ఫ చట్ట సవరణ బిల్ పై రాష్ట్ర వక్ఫ బోర్డు వ్యతిరేక తీర్మానాన్ని , సీఈఓ విధులను పొడిగిస్తూ వెలువడిన హై కోర్టు ఉత్తర్వుల పై హర్షం వ్యక్తం చేశారు . బిజేపీ ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా తీర్మానం చేసిన భారతదేశ మొట్టమొదటి వక్ఫ బోర్డు గా తెలంగాణ రాష్ట్ర వక్ఫ బోర్డు చరిత్ర కి ఎక్కడం ఎంతో గర్వకారణం అని సీఈఓ ఛైర్మన్ మరియు గౌరవ బోర్డు మెంబర్ లకు అడ్వకేట్ సాదిక్ షేక్ శుభాకాంక్షలు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర వక్ఫ బోర్డు సీఈఓ గా అసదుల్లా విధులను పొడిగిస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పును కూడా సాదిక్ షేక్ స్వాగతించారు . అసదుల్లాహ్ లాంటి సీనియర్ మరియు సిన్సియర్ అధికారులు వక్ఫ బోర్డు కి ఎంతో అవసరం అని వారి సేవలు ఎప్పుడూ ప్రశంసనీయం అని పేర్కొన్నారు . వక్ఫ చట్ట సవరణ బిల్ పై భవిష్యత్తు కార్యాచరణ , వక్ఫ ఆస్తుల పరిరక్షణ , రెవెన్యూ అభివృద్ధి తదితర అంశాల పై సీఈఓ అసదుల్లా తో హైదారాబాద్ వక్ఫ బోర్డు ఆఫీస్ లో కలిసి చర్చించడం ఎంతో సంతృప్తినిచ్చిందని భవిష్యత్తు కార్యాచరణ వక్ఫ చట్ట సవరణ బిల్ పై చట్ట సభల్లో జరిగే తీరుని బట్టి ప్రకటిస్తాం ముఖ్యంగా సమ్మాన్ ఎన్జీవో తరఫున వక్ఫ చట్ట సవరణ బిల్ వల్ల కలిగే నష్టాలను, ప్రమాదాలను రాజ్యాంగ ఉల్లంఘనలను ప్రజలకు వివరిస్తూ చైతన్య కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు...

# 5 ఎకరాల భూమి ఉన్నోళ్లకు అంతోదయ రేషన్ కార్డు.

**- భూమిలేని పేదలకు రేషన్ కార్డ్ ఇవ్వరా.**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.**

**కరపత్రం సంగారెడ్డి జిల్లా మార్చ్ 03,**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ తాలూకా సిర్గాపూర్ గ్రామంలో తలెత్తిన సమస్య పరిష్కరించాలని అనర్హుల నుండి అంత్యోదయ రేషన్ కార్డులు తొలగించి అర్హులకు ఇవ్వాలని గ్రీవెన్స్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ కలెక్టర్ ఏవో పరమేశంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ



సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలంలో గౌడ్ గామా కే గ్రామంలో ఐదు ఎకరాలు భూమి ఉన్నటువంటి వారికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇచ్చారని వాటిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని భూమి లేనటువంటి గ్రామ పేదలకు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు పేదలకు రేషన్ కార్డు ఇవ్వడానికి అనేక లోసుగులు పెట్టి ఇవ్వడం లేదని,మరి అనర్హుల చేతుల్లోకి అంత్యోదయ రేషన్ కార్డులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు వెంటనే సర్వేలు నిర్వహించి అనరుల కార్డులను తొలగించి అర్హులకు ఇవ్వాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పేదలు సంతోష్, రాములు, వెంకటేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

13

# ఇంద్రానగర్ కాలనీ 10వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చావా నారాయణరావు గారి జన్మదిన వేడుకలు





**కరపత్రం ఖమ్మం ప్రతినిధి:-**

10 డివిజన్లోని ఇంద్రానగర్ సుందరయ్య నగర్ కాలనీ వాసులు గుండ్లపల్లి శ్రీనివాసరావు బీసీ జేఏసీ మరియు నాయి బ్రాహ్మణ ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నాయకులు చావా నారాయణ రావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు కాలనీవాసులు మాట్లాడుతూ నారాయణరావు గారు ఎల్లవేళలా మాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ మాకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం చూపుతూ మా కాలనీ డెవలప్మెంట్ కి మరియు మాకు అన్ని విధాలుగా సహకరించిన చావా నారాయణ రావు గారి జన్మదిన వేడుకలను మా కాలనీవాసుల సమక్షంలో జరుపుకొనడం మాకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాలనీవాసులు కోరుతున్నాం చావా నారాయణ రావు గారు మాట్లాడుతూ నేను గత కొన్ని సంవత్సరాలుగా డివిజన్ లోని ప్రజల సమస్యలపై నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటున్నానని మరల మీకు నా శక్తి వంచన లేకుండా డివిజన్ డెవలప్మెంట్ విషయంలో అలాగే మీ అందరికీ సేవ చేసుకునే విషయంలో మీకు అందుబాటులో ఉంటానని నా జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు గుండ్లపల్లి పుణ్యవతి ఎండి హుస్సేన్ బి షేక్ జావిద్ ఎండి యాకూబలి శీలం వెంకటేశ్వర్లు ఎస్ కే మూసా మౌనిక గోర్బి లక్ష్మి పద్మ మేకల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.....

# అన్నదాతా సుఖీభవ

**- 1409 రోజులుగా అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం**
**- మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**కరపత్రం సిరిసిల్ల రాజన్న జిల్లా మార్చ్ 03,**

వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1409 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగాపుట్టినరోజు సందర్భంగా వజ్జల రాజన్న శర్మ ఉమ దంపతులు,పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు రామ సుమతి వెంకటేశ్వర్లు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు,





నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, పాత సంతోష్, చల్లా సత్తయ్య, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

11

# తాండ్ర శ్రీహస్ జ్ఞాపకార్ధం.. ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ఫ్యాడుల పంపిణీ..

**- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి.**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, మార్చి 3.**

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు తాండ్ర శ్రీహస్ జ్ఞాపకార్థం వారి తండ్రి లక్ష్మణ్, సోమవారం వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 80 మందికి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న, చల్లూరు మాజీ ఎంపీటీసీ తాండ్ర శంకర్ లు మాట్లాడుతూ..విద్యార్థిని,విద్యార్థులు చక్కగా చదువుకొని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ప్రయాణం సాగించి ఉన్నతమైన స్థానాలకు చేరుకొని కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రవీందర్, లెక్చరర్లు సిహెచ్ భాస్కర్, సుమలత, జైపాల్, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,ముఖ్య సలహాదారుడు దరిపెల్లి మురళి, సభ్యులు దూలం సురేష్, బండారి సందీప్, వడ్లూరి హనుమంతు, కనుకుట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో...

**– మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్:**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం పై ప్రతి రోజు సోషల్ మీడియా ద్వారా అనుచిత వ్యాఖ్యలు,ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని,లేనిచో కాంగ్రెస్ నాయకులు తగిన బుద్ధి చెపుతారని పాలకుర్తి మాజి ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్ హెచ్చరించారు.సోమవారం కుక్కలగూడూర్ గ్రామ కాగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడం భాపు,గుడిపెల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పు ప్రసాద్,జయ్యారం గ్రామశాఖ అధ్యక్షుడు భూషణవేణి తిరుపతి తదితరులతో కలిసి జయ్యారంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలొ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.... విదేశాలలో ఉంటు విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్న వ్యాళ్ల హరీష్ రెడ్డికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ను,అతని సతీమణి మనాలి ఠకూర్ ను విమర్శించె నైతిన విలువ లేదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుర్తి ఎంపీపీగా పదవి అనుభవించిన మి తల్లి అనసుర్య పాలకుర్తి మండలంలో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని విమర్శించారు.అనునిత్యం రామగుండం నియోజక వర్గం ప్రజలకు అందుభాటులో ఉంటు ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్న ప్రజా నాయకులపై మరోసారి దిగజారుడు వ్యాఖ్యలు చెస్తే సహించేది లేదన్నారు.

## వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి..ప్రణవ్.

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మార్చి 3**



రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో,మండలాల్లో,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

## నిరుపేద అడబిడ్డ పెళ్లికి 50 కిలోల బియ్యం అందజేత..



**– అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి.**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, మార్చి 3.**

వీణవంక మండలం కొండపాక గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పంజాల సంయుక్త వివాహం మార్చి 6వ తేదీ గురువారం ఉన్నందున, ఈ విషయాన్ని కొండపాక గ్రామస్తులు అతిథి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి నర్సింగాపూర్ గారికి తెలుపగా, తన యువ సైన్యం ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సంయుక్త తండ్రి పంజాల శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం మరణించగా, నిరుపేదరికంలో కుటుంబం జీవనం కొన సాగిస్తున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ సునీల్, సమ్మయ్య సార్, శ్రీనివాస్, రామకృష్ణ, మద్దుల ప్రశాంత్ పటేల్ , రమేష్, కొమురయ్య, విద్యాసాగర్,రమేష్, మొగులయ్య, కొమురయ్య, రాజయ్య, రాజు, సురేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ మెరిట్ విద్యార్థులకు రోజ్ ఫౌండేషన్ చేయూత...

**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చి 03.**



మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు సిఎస్ఎం లో చదువుతున్న ముగ్గురు మెరిట్ విద్యార్థులకు సోమవారం కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ రోజ్ ఫౌండేషన్ చెక్కులను అందించారు.స్వచ్ఛంద సేవా సంస్థ, పిల్లల,వృద్ధుల అనాధాశ్రమం నిర్వహణతో పాటు కరోనా కాలంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు హైద్రాబాద్ కు చెందిన రోజ్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్షిప్ లను అందిస్తుంది. ఇందులో భాగంగా మంథని జెఎన్టియులో సిఎస్ఎం చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థులైన సంజన,వి.సాత్విక,ఎ.శివకుమార్ లకు పది వేల రూపాయల చెక్కులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు.ఈ స్కాలర్షిప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సిఎస్ఇ ఫ్యాకల్టీ కె శ్రీనివాస్, పరిపాలనాధికారి సుమన్,ఫిజికల్ డైరెక్టర్ పింగిలి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదాలు నివారించుటకు హనుమాన్ మందిరం నుండి పాత బస్టాండ్ వరకు స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదాలను నివారించండి

**– సంగారెడ్డి ట్రాఫిక్ సిఐ, టౌన్ సీఐ లకు మెమోరండం సమర్పిస్తున్న**
**– డా. కూన వేణుగోపాలకృష్ణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం,కాలనీ వాసులు**

**కరపత్రం సంగారెడ్డి జిల్లా మార్చ్ 03, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 4వ, 23వ,శివాజీనగర్ వార్డులను కలుపుతూ (హనుమాన్ మందిరం నుండి పాత బస్టాండ్) వరకు ఉన్న బి.టి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను వేయించుట కొరకు సంగారెడ్డి పట్టణ సిఐ,కి పట్టణ ట్రాఫిక్ సీఐ కి కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న



తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు ప్రముఖ సంఘసంస్కర్త సామాజిక ఉద్యమ సారథి యువజన సంఘాలకు స్ఫూర్తి నాయకుడైన కూన వేణుగోపాలకృష్ణ సంగారెడ్డి కాలనీల వాసులతో సంబంధిత అధికారులతో కలిసి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని హనుమాన్ మందిరం నుండి పాత బస్టాండ్ వరకు నాలుగవ 23వ శివాజీ నగర్ వార్డులను కలుపుకొని బీటీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ కట్టలను ఏర్పాటు చేసి తరచూ పెద్ద సంఖ్యలో



ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రమాదం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది, తక్షణమే ఈ సమస్యపై సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసి వాహన ప్రమాదాల నుండి ప్రజలను ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# సిర్గాపూర్ మండలం,గౌడ్ గామ(కే) గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలి.

**– పనులు కల్పించని అధికారులపై చర్యలు తీసుకోవాలి.**
**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.**

**కరపత్రం సంగారెడ్డి జిల్లా మార్చ్ 03, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు అడిగిన ప్రతి పేదవారికి వెంటనే కల్పించాలని డిఆర్డిఏ పీడీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి వలసల్ని నివారించి తాను నివసిస్తున్న సొంత గ్రామంలో



పనులు కల్పించాలని చట్టం చెబుతున్న సిర్గాపూర్ మండలం గౌడ్ గామ(కే)గ్రామంలో పేదలు ఉపాధి హామీ పనులడిగిన చూపించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.రెక్కాడితేగాని డొక్కాడ నటువంటి పేదలకు ఉపయోగపడేటువంటి ఉపాధి హామీ పనిని కొందరు పనులు కల్పించకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు లేక అనేక చోట్లకు వలసలు వెళుతున్నటువంటి పేద ప్రజలకు ఉపాధి హామీ పని ఉపశమనంగా ఉందని,పనులు కావాలని పేదలు సంబంధిత అధికారులు అయినటువంటి ఎంపీడీవో(పిఓ), ఏ.పీ.ఓ.లను కలిసి విన్నవించిన పనులు చూపించడం లేదు ఎందుకని ప్రశ్నించారు. కూలీలు ఉపాధి హామీ పని కావాలని కోరిన వెంటనే పనులు కల్పించనటువంటి అధికారులపై చర్యలు తీసుకుని ప్రతి కూలీకి పనులను కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కూలీలు నవీన్, సంతోష్, రాములు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

**– ప్రతి విద్యార్థిని విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి**
**– విద్యార్థులు చిన్ననాటి నుండే మాత సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో చదివి ఉన్నత విజయాలు సాధించాలి**
**– డా.బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కును భారత రాజ్యాంగ స్ఫూర్తితో గొప్ప గొప్ప చదువులు చదివి మహిళలు ఉన్నత శిఖరాలకు దిగాలి**
**– న్యాయమూర్తి బి. రమేష్, సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా కార్యదర్శి న్యాయ సేవ అధికార సంస్థ సంగారెడ్డి జిల్లా**

**కరపత్రం సంగారెడ్డి జిల్లా మార్చ్ 3, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం ఇంద్రేశం గ్రామంలో మహాత్మ జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల యందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ బి.రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోస్తవ కార్యక్రమములో బాగంగా న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ బి.రమేష్ హాజరై మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు భారత రాజ్యాంగం పైన రాజ్యాంగం కల్పించిన హక్కుల పైన, చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు, విద్యార్థిని విద్యార్థులు మహిళా దినోత్స వారోత్సవాలలో భాగంగా



చట్టాల పైన ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం ద్వారా అవగాహన పొంది డా.బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే మరి కొందరు మహనీయుల ను స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి అన్నారు, విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో అంకితభావంతో శక్తివంచన లేకుండా అన్ని రంగాల్లో రాణించుటకు విజ్ఞానవంతులుగా ఎదిగి ముందుకు రాణించాలి అన్నారు, భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యంలో యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ఎట్ల నడుచు కోవాలి అని ,న్యాయ వ్యవస్థలో చట్టబద్ధంగా ఎలా ఇట్లు నడుచుకోవాలి అనే అంశాల పైన సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది, అదేవిధంగా సంక్షేమ రెసిడెన్షియన్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల వార్డెన్స్ అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యార్థుల యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక అలసత్వం వహిస్తే ఏదైనా సంఘటనలు చోటుచేసుకున్నట్టయితే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు, అన్నారు. మహిళా సాదికరత





సాధించడం కోసం మహిళ దినోత్సవ కార్యక్రమలు జరుపుతున్నామని , విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు అని న్యాయమూర్తి జి. రమేష్ తెలియజేస్తూ, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను విద్యార్థులను అడిగి ప్రత్యక్షంగా పరిశీలన చేయడం జరిగింది, అదేవిధంగా
హాస్టల్ వార్డెన్ ని పిల్లలకు అందించే ఆహార పద్ధతులను , వసతి వివరాలు అదిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తో పాటు,పటాన్చెరు సబ్ ఇన్స్పెక్టర్ కుర్షీద్, ప్రిన్సిపాల్ నాగ జ్యోతి ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక జడ్పీహెచ్ఎస్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

**– ముఖ్యఅతిథిగా హాజరైన.. ఎంఈఓ శోభారాణి...**

**కరపత్రం ప్రతినిధి, వీణవంక,మార్చి 3.**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సోమవారం వీణవంక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సైన్స్, ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు





సృజనాత్మకంగా ఆలోచించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శివరాత్రి సాయి చరణ్, వనం ప్రణవి, పరకాల అక్షయ్ ,మిట్టపల్లి వర్షిత్ ,ఆయేషా ,మిట్టపల్లి వరుణ్ ,వడ్డేపల్లి హరి వరుణ్ ల కు మండల విద్యాధికారిణి శోభారాణి బహుమతులను ప్రధానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.